

మీ జోష్.. ఓకేనా?

# కరెంట్ మీటర్

**1** రూపంలో రైలును, వేగంలో విమానాన్ని పోలిన అత్యాధునిక అల్ట్రా సూపర్‌సోనిక్ హైస్పీడ్ ట్రెయిన్‌ను చైనా అభివృద్ధి చేసింది. దీనికి ఏమని పేరుపెట్టారు?

**2** భారత్-యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య వ్యాపార సంబంధాల్లో చేసిన సేవల కుగాను బ్రిటిష్ రాజు చార్లెస్- 3 నుంచి ప్రతిష్ఠాత్మక నైట్‌హుడ్ గౌరవం అందుకున్న ప్రముఖ భారతీయ వ్యాపారవేత్త ఎవరు?

**3** ఈ ఏడాది లీప్ సంవత్సరం. ప్రతి నాలుగేండ్లకు ఓసారి ఫిబ్రవరి 29న మాత్రమే అచ్చయ్యే ఓ వ్యంగ్య పత్రిక వార్తల్లో నిలిచింది. 20 పేజీల్లో వెలువడిన ఆ ఫ్రెంచి పత్రిక పేరేంటి?

**4** ఐర్లాండ్‌కు చెందిన వైద్య సాంకేతిక సేవల సంస్థ ఒకటి తమ ఇంజినీరింగ్ అండ్ ఇన్నొవేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించింది. అమెరికాకు వెలుపల అతిపెద్ద కేంద్రాన్ని నెలకొల్పిన ఆ సంస్థ ఏది?

**5** అమెరికా కేంద్రంగా పనిచేసే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సేవల సంస్థ స్నోఫ్లేక్ కొత్త సీఈఓగా నియమితులైన భారత సంతతి వ్యక్తి ఎవరు?

**6** 'గబ్బర్‌సింగ్' సినిమాలో 'పిల్లా నువ్వులేని జీవితం, 'కింగ్' సినిమాలో 'గింత గింత పాలసుక్కకే' పాటలతో శ్రోతల హృదయాలను గెలుచుకున్న తెలంగాణకు చెందిన ఓ నేపథ్య గాయకుడు ఇటీవల మరణించాడు. ఆయన పేరేంటి?

**7** తన సరిహద్దులలో ప్రవహించే ఓ నది జలాలను భారత్ పూర్తిగా వినియోగించుకోనుంది. దీంతో, ఇకనుంచి పాకిస్తాన్‌కు నీటి సరఫరా ఆగిపోనున్నట్టు వార్తలు వచ్చాయి. ఆ నది పేరు?

**8** మూడు నెలలపాటు కబడ్డీ అభిమాను లను ఉర్రూతలూగించిన 'ప్రో కబడ్డీ లీగ్ సీజన్-10' ఫైనల్ మ్యాచ్ హైదరాబాద్ వేదికగా జరిగింది. ఈ విడత ఏ జట్టు విజేతగా నిలిచింది?

**9** హాలీవుడ్ సినిమాలను భారతీయ భాషల్లో రీమేక్ చేయడం సాధారణం. దీనికి భిన్నంగా తొలిసారిగా ఓ భార తీయ చిత్రాన్ని హాలీవుడ్‌లో రీమేక్ చేయనున్నారు. ఆ చిత్రం ఏది?

**10** త్రిపుర రాష్ట్ర ప్రజల సంప్రదాయ అలంకరణలో విడదీయరాని భాగమైన ఓ రంగురంగుల వస్త్రానికి ఇటీవల భౌగోళిక గుర్తింపు దక్కింది. దాన్ని ఏమని పిలుస్తారు? హైదరాబాద్ పేరు చెప్పగానే గుర్తొచ్చే ఏ అలంకరణకు భౌగోళిక గుర్తింపు లభించింది?















## జవాబులు

1 టీ– ఫ్లైట్
2. సునీల్ భారతీ మిత్తల్ (తొలి భారతీయుడు)
3. లా బోగీ డు సాపెర్
4. మెడ్‌ట్రానిక్
5. శ్రీధర్ రామస్వామి
6. వడ్డేపల్లి శ్రీనివాస్

7. సింధు నది ఉపనది అయిన రావి
8. పుణేరి పల్టన్ జట్టు– హర్యానా స్టీలర్స్ జట్టును ఓడించి కప్‌గెలుచుకుంది.
9. మలయాళ సినిమా దృశ్యం
10.రీసా వస్త్రం, హైదరాబాద్ లక్కగాజులు